


చేతిలో రిబ్బను తిప్పుకుంటూ లోపలికొచ్చింది పక్కింటి పాప. ఆయన బూట్సు లేసులు ముడివేస్తూ తలెత్తి చూశాను. 'వదినా రిబ్బను' అగటానికి వీల్లేదన్నట్టుగా అంది పాప. రెండో బూటు ముడి కూడా వేసి పాపను దగ్గిరికి తీసుకున్నాను. ద్వాదశాదిత్యులు గతి తప్పినా పాప అలసంగా బడికి వెళ్ళడం, ఆయన ఆలస్యం కాకుండా ఆఫీసుకు వెళ్ళడం నేను కాపరానికి వచ్చిన తరువాత చూడలేదు. పని ముగించుకుని పాలపిట్టలా తుర్రుమంది పాప. ప్యాంటు లోపలికి చొక్కా తోసుకుంటూ గదిలో కడుపుపెట్టా రాయన.

'చూడూ, మొగుడు ఇంటో వుండడం ఇష్టం లేకపోతే ఆ మాట చెప్పెయ్యి - అంతే కాని ఆఫీసు పేరుతో ఇలా నా ప్రాణం తియ్యకు.'

'రోజూ ఆఫీసుకు ఆలస్యంగా వెళ్ళినా మీ ఉద్యోగం వుంచిన ధర్మాత్ము డెవడండీ?' అప్పటి కాయన ముస్తాబు పూర్తయింది. 'నే వెళ్ళనా?' వాక్యం పూర్తి కాకుండానే దగ్గిరకొస్తూ 'అనవాయితీ తీర్చుకుని వెళ్ళిపోతాను' అంటూ దగ్గిర కొచ్చారాయన. నా అభ్యంతరం పెదాలు దాటి రాకుండానే మూతబడిపోయాయి. నవ్వుతూ గుమ్మం వేపు నడిచారాయన. 'ఏయ్, మీ షేక్స్పియర్ని చేసుకున్నా ఇలాగే ఆఫీసుకు గెంటే దానివా-కావ్యలోకంలో పడిపోయే దానివా?' గుమ్మం దాటుతూ, ఉన్నట్టుండి వెనక్కి తిరిగి అనేసి వెళ్ళిపోయా రాయన.

తలుపువేసి వచ్చి కూచున్నాను. ఆయన ఆ మాట అని వెళ్ళకుండా వుంటే బాగుండేది. షేక్స్పియరు!

ఈ మధ్య తరచుగా ఎందుకు గుర్తు చేస్తున్నారో సరిగా అర్థం కాలేదు.

మగవాళ్ళ ఔత్సుక్యాన్ని కప్పి పుచ్చుకోడానికి ఛలోక్తులు విసురుతారేమో ఎదుటి అతడానిమీద; షేక్స్పియర్!

* * *

వందసార్లు అన్నానికి పిలిచినా కుర్చీకి అంటుకుపోయి పలక్కుండా కూచున్నా రాయన. విసుగెత్తి చదివే పుస్తకాన్ని ఊడలాక్కున్నాను, పుస్తకం లాగిన చేతిని దొరకపుచ్చుకొని కదలకుండా బంధించారు. 'మంచి రసపట్టులో ఉంటే నీకేం జబ్బు? ఫరవాలేదు. పరైనప్పుడే చేతికి దొరికావు.'

'అన్నానికి లేవండి బాబూ.'

'వసూ, నువ్వెప్పుడేనా ప్రేమించావా?' నెయ్యివేసుకుంటూ హఠాత్తుగా అడిగారాయన. 'బావుంది' ఏం చెప్పాలో తోచక అన్నాను. 'నిజంగానా?' 'అందుకే మిమ్మల్ని ఆ పుస్తకాలు చదివి నా ప్రాణాలు తియ్యద్దని చెప్తున్నాను. ఇంకెప్పుడూ ఈ చచ్చు ప్రశ్న అడక్కండేం?'

ఎందుకో ఆయినేం మాట్లాడలేదు. నా వేపు ఓసారిచూసి నిశ్శబ్దంగా తలవంచుకుని తినడంలో మునిగిపోయారు.

తమలపాకులు ఒక్కొక్క చిలకే చేతికి అందిస్తూంటే మేకలా నమిలేస్తూ— పుస్తకం చేతిలో ఉంచుకొనే— పోటి కదిస్తున్న చెయ్యి పట్టుకుని 'ఈ పుస్తకంనిండా ప్రేమే. విన్నెవరూ మన పెళ్ళిముందు చూడలేదా వసూ?' అన్నారాయన.

చాలా మామూలుగా ధ్వనించిన ఈ ప్రశ్న వెనక ఏదో తమాషా ఔత్సుక్యం వినిపించింది నాకు. నవ్వుతున్న ఆయన కళ్ళలోకి చూస్తూ అన్నాను 'లేదు-మిమ్మల్నే వరించేశాను.'

'కాలేజిలో చదివేటప్పుడు నీకెవరన్నా ఇష్టం వుండేది కాదా?'


మూడు సంవత్సరాలు పాతబడ్డ ఈ ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో నాకర్థంకాలేదు. సూటిగా చూస్తున్న ఆయన కళ్ళూ, ప్రశ్నల్లో శబ్దించే వింత కుతూహలం నా సమాధానంకోసం నిర్బంధించగా చెయ్యి నిమురుతూ అన్నాను.

'లేదు. నా నోటికి జడిసేవాళ్ళు.'

పెద్దగా నవ్వేరాయన: 'ఫూల్స్, ఆడవాళ్ళ బలహీనతని దాచుకోడానికి గడుసుదనం ఓ పెద్దబురఖా— నే నైతేనా?'

'మీరేనా అంతే. ఒక్కడు నా ముందుకొచ్చి ఓట్లుకూడా అడిగేవాడు కాదు తెలుసా? ఇంటిదగ్గిర ఒక్క మా మూర్తితప్ప ఎవరూ నా ముందు నోరెత్తలేదు.' బుగ్గమీద సున్నితంగాకొట్టి నవ్వుతూ అన్నాను.

'మూర్తి ఎవరు?'



'మధుమూర్తి.'

ఓ క్షణం అతనిరూపం మెదడులో కనిపించేవరకూ ఆగిఅన్నాను. 'నేను కాలేజిలో చదివేటప్పుడు వాళ్ళు మా యింట్లో వుండేవాళ్ళు. చాలా సరదాగా వుండేవాడతను. ఒక్క అతనుమాత్రం చనువుగావచ్చి పలకరించేవాడు.'

నాకు తెలియకుండానే దొర్లిపోతున్న వాక్యాలకి కళ్ళెంవేస్తూ ఆయనవేపు చూశాను. ఆయన కళ్ళలో మెరుస్తున్నతొందర, ఆదుర్దా నిజంగా నన్ను ఆశ్చర్యపరిచాయి. చెవి పట్టుకుని అన్నాను; 'ఏమిటలా చూసేస్తున్నారు ?' 'లేదు. మధుమూర్తి గురించి చెప్పు' ఎందుకో, కానీ ఆయన అడిగారని మాత్రం కాదు; ఆయన ఏదేనా అడిగితే తప్పకుండా చెయ్యకపోవడం బాగా అలవాటు చేసుకున్నాను.

బహుశా నాకే అసంకల్పితంగా జ్ఞాపకం చేసుకోవాలని అనిపించిందేమో. కొత్తగా గుర్తువస్తున్న పాత జ్ఞాపకాలని స్తబ్ధుగా వింటున్న ఆయన్నిచూస్తూ రాశిగా పోశాను.

'అయితే మీ మధుమూర్తి మహాకవి అన్నమాట.'

'మామూలు కవే.'

"అదృష్టవంతు రాలివి. ఓ షేక్స్పియరుకి నీ మీద..." ఆయన వాక్యం పూర్తి కానివ్వలేదు; చేత్తో నోరు మూశాను.

"నీకు తెలియదు. ఆడవాళ్ళకి మగవాణ్ణి తిరస్కరించడంలో గొప్ప పరవాపుంది; తరవాత మిగిలే గర్వం జాగ్రత్తగా దాచుకుంటారు."

"ఏమో, నాకు తెలియదు."

"మీ షేక్స్పియర్నడుగుం అన్నను. అతనెప్పుడూ నీకు ఉత్తరాలు రాయడేం? భయమా?"

* * *

ఆయన వాటా కాఫీ ఫ్లాస్కులో పోసి మళ్ళీ కుర్చీలో జారగిలపడి, చేతి కందిన పత్రిక తిరగేస్తున్నాను. తిరిగి పోతున్న పుటల్లో హఠాత్తుగా నాకు పరిచితమైన పేరు దగ్గర ఆగిపోయాయి కళ్ళు. జాగ్రత్తగా మళ్ళీ చూశాను. వచ్చేవారం మధుమూర్తి కథ వేస్తారట, ఫరవాలేదు. ఈ మధ్య రాసినవి కప్పెట్టకుండా పత్రికల వెలుగులోకి వస్తున్నాడన్న మాట. షేక్స్పియరు! మధు ఈ నామాంతరం గుర్తు రాగానే ఏదో చేదు తిన్నట్లయింది. ఓ సామాన్య యువకుణ్ణి ఓ మహావ్యక్తితో పోల్చడంలో ఎంత వ్యంగ్యం ఉంది! కసి? మధు పెళ్ళి చేసుకున్నాడా? చేసుకోడేమో. మరి ఊహల్లో, అవాస్తవిక జగత్తులో బతికే మధులకి పూర్తి ప్రాపంచికలైన భార్యలు దొరకడం కష్టమేమో.

ఓ రోజు మధ్యాహ్నం భోజనం అవగానే స్నేహితురాలికి ఉత్తరం రాస్తూ కూచున్నాను. నాన్నగారు ఊళ్ళోలేరు. గుమ్మందగ్గర ఎవరో నుంచున్నట్టు కనిపించి, ఎవరని పిలిచాను. భుజం మీదుగా వేళ్ళాడే ఏదో ఆఫీసు కాలూకు గుర్తు, తలపాగా; మూర్తీభవించిన ఆఫీసు బంట్రోతు. మా పక్కవాటా వాళ్ళ ఆఫీసరుగారికి కావాలిట. పెద్ద బాదరబందీ లేదు. కొత్తగా ఊరికి బదిలీ అయివచ్చాట్ట. మాటల మధ్యలో ఉండగానే అమ్మ వచ్చింది. సుమారు అరగంట తరువాత ఆమె నిశితప్రశ్నాఘాతాలకి తట్టుకుని కూడా ఇంకా నిలబడిఉన్న బంట్రోతును చూశాను. సోమవారం మళ్ళీ కాలేజికి వెళ్ళి సాయంకాలం ఇంటికి రాగానే మా పక్కవాటా గుమ్మానికి ఓ సిల్కు తెర రెపరెపలాడుతూ కనిపించింది. లోపలికి అడుగు పెడుతున్న నాకు తెర తొలగించుకుని రంగప్రవేశం చేస్తున్న ఓ యువకుడి పొడుగాటి రూపం కనిపించింది. అతనే మధుమూర్తి. బంట్రోతు తన పరిభాషలో చెప్పినట్టుగానే వాళ్ళకి ఏ బాదరబందీ లేదు. ఆమె ఆరోగ్యం అంత మంచిదికాదు. మధుమూర్తి తర్వాత ఓ మగపిల్లవాడు పుట్టిపోయాట్ట. రోజుకోగంట ఆమె

మధుమూర్తిని పెళ్ళిచేసుకోమని నిర్బంధించడానికి కేటాయించేది. బియ్యేపాసయి, ఉద్యోగాన్వేషణలో ఉండేవాడు అతను. ఉద్యోగం ఎలాగూ దొరకదని తెలుసుకాబోలు, దొరికేవరకూ పెళ్ళిచేసుకోనని ఖచ్చితంగా రోజూ చెప్పేవాడు

ఓ రోజు సాయంకాలం డాబా మీద చదువుకుంటూ కూచున్నాను. మధుమూర్తి అడుగుల చప్పుడు విని తలెత్తి చూశాను, పుస్తకం మూంచి. చేతిలో పుస్తకం చూసి, దానిమీద చర్చ ప్రారంభించా డతను. నాకేం అర్థంకాలేదనే చెప్పాలి. ఇతరుల కర్థంకాని కొన్ని విషయాలు, సాధ్యమైనంత అర్థం కాకుండా చెప్తేనే బావుంటుందేమో.

'నువ్వు పుస్తకాలు ఎక్కువ చదువుతావా?'

'నీఅంత కాదు.'

ఎందుకో పెద్దగా నవ్వేడతను. మధుమూర్తి నవ్వితే పసిపిల్లవాడు నవ్వినట్టుంటుంది. చెవుల దగ్గర్నుంచి ఎర్రగా కందిపోతాడు. ఉంగరాల జుట్టును సరిగా దువ్వకపోవడం అతని ప్రత్యేకత. తల వెనక్కి వాలేసి, హాయిగా గుండెల్లోంచి నవ్వుతాడతను. అయితే సామాన్యంగా ఎందుకతను నవ్వుతాడో తెలియదు.

'అవును, నువ్వు ఉద్యోగం ఎందుకు చెయ్యవు?'



'దొరకలేదు కాబట్టి.'

'మీ అమ్మగారు చెప్పడం, ఏదో ఉద్యోగం వచ్చినా వదిలిపెట్టావటగా. మీ నాన్నగారు నిన్నెక్కడా మళ్ళీ రికమెండ్ చెయ్యనన్నారట.'

'ఏ వరకూ వచ్చిందా? నిజమే. వెధవ ఉద్యోగాలు. ప్రతి పెద్ద ఉద్యోగి కింది వాళ్ళని బానిసల్లా చూడ్డం. రోమన్ చక్రవర్తులు గుర్తొస్తారు. వాడు బజార్లో కనిపించినా మనం ఒణికి చచ్చిపోవాలి. వాణ్ణి చూసి భయపడ్డమే మన జీవిత ధ్యేయం.'

మధుమూర్తి ఉద్యోగం ఎందుకు పోయిందో నాకు అర్థం అయింది.

'పనిలేదుకదా అని ఏదో రాసుకుంటున్నాను. పనిలేక పోయినా సరే ఊరికే ఉండకూడదట. ఉన్న పని త్వరగా చెయ్యకపోవడం, పని లేకపోయినా చేస్తూండడం ఆఫీసుల్లో ఉండడానికి మొదటి అర్హత. అది నాకు తెలియదు.'

'ఏం రాస్తున్నావు? కథలా ?'

మధుమూర్తి బాగా సిగ్గుపడ్డాడు. తలవంచుకుని అవునన్నాడు. అప్పటివరకూ అతను కథలు రాస్తాడని నాకు తెలియదు.

'పోనీ ఎమ్మే చదవకూడదా?'

'ఇవాళ ఇన్నిప్రశ్నలు వేస్తున్నావేమిటి? ... చదివేవాణ్ణే, సాగర్ వెళ్లాను, జబ్బు చేసింది.'

నవ్వేశాను! 'మీ అమ్మ చెప్పారు.'

'నీతో నిజం చెప్తున్నాను. జబ్బు నిజంగానే చేసింది. నాకు జబ్బు కంటే బాధ కలిగించింది ఆ వాతావరణం. స్నేహితులు లేరు, ఆత్మీయత లేదు. ప్చ్. కాఫీ, మంచి స్నేహితులు, జబ్బు నన్నిక్కడికి రప్పించాయి.' ఓ క్షణం ఆగి అతనే అన్నాడు. 'ఎమ్మే చదివే వుంటే నిన్నెప్పుడూ కలుసుకునే వాణ్ణి గాదు.' పనుందంటూ చరచర మెట్లు దిగి వెళ్ళిపోయాడు మూర్తి. కథలు రాసే ఆ వ్యక్తి ఎందుకంత అమాయకంగా ఉన్నాడో నాకు తెలియలేదు. సాగర్‌లో జబ్బుకి నవ్వుకున్నాను.


## ఉదరాంతకి

చంటి పిల్లల సమస్త అనాసలు, లివర్ అండ్ ప్లీన్సు వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును.

## అమృత సంజీవినీమాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధుల పోగొట్టి తల్లికి, గర్భస్థ శిశువునకు బలము కలిగించి సుఖప్రసవము, సత్సంతానము కలుగజేయును.

## శ్రీ భుజంగరాడ్వైద్యశాల

ప్రొప్రయిటర్సు 'భిషక్‌శిరోమణి' పొన్నాడ పేరయ్య అండ్ సన్సు

తాళ్ళరేవు, తూర్పుగోదావరిజిల్లా.

స్నేహితురాళ్ళతో ఓ రోజు ఏదో మాట్నీకి వెళ్ళివస్తున్నాము. 'ఎక్కణ్ణించి?' అనుకోకుండా విన్న ప్రశ్న తాలూకు మనిషిని చూశాను. 'రోడ్డు మీద చదువుకునే అమ్మాయిలు పరధ్యానంగా నడిస్తే బియ్యే చదవడానికి పనికిరారు.' అలాగే నిలబెట్టి ఇంకా మాట్లాడే ధోరణిలో ఉన్న మధుమూర్తిని చూశాను.

'రా, నాకూ ఏవీ తోచడంలేదు నేను మేడమీద ఉంటాను. త్వరగా వచ్చి కబుర్లు చెప్పు.' నా సమాధానంతో ప్రమేయం లేకుండానే పక్కపక్కనే నడుస్తూ ఇద్దరం ఇంటికొచ్చాం.

గాలికి చెదరిపోతున్న జుట్టు తోసుకుంటూ అడిగాను—

'ఊళ్ళో ఎవరూ స్నేహితులు లేరా?'

'ఉండరు కూడా.'

'ఏం?'

'సినిమాల గురించీ, అమ్మాయిల గురించీ ఉపన్యాసాలు, రెంటిగురించీ తెలియకుండా ఇచ్చేవాళ్ళు నాకు స్నేహితులు కారు గనక' నేనేం మాట్లాడలేదు. కాసేపాగిన తరవాత ఉన్నట్టుండి అడిగాను 'నీ కథలు పత్రికల్లో పడవేం?'

'నేను పంపను; ప్రతి సంవత్సరం నేను అప్పటివరకూ రాసిన రచనలకి దహన సంస్కారాలు చేస్తూంటాను. అయినా రాసిన ప్రతి చెత్తనీ అచ్చులో చూసుకోవాలని కోరిక లేకపోవడమే రచయితగా నాకు మిగిలిన మొదటి అర్హత.'

'పోనీ నాకిస్తావా నేను చదువుతాను.'

నా వేపు చూశాడు మధుమూర్తి. 'ఆడవాళ్ళ జాలికోసం ఎదురు చూడని మగాడూ, మగవాడి జాలి పొందని స్త్రీ చాలా అరుదుగా ఉంటారు. రేపు గుర్తుచెయ్యి.'

'జాలి ఏమిటి?'

'ఏమీ లేదు. ఇంత బాగా రాస్తూ కూడా మా ఇంట్లో అద్దెకుంటూ ఇలా అయిపోయాడేమా అని జాలి పడతావని' ఇద్దరం నవ్వేశాం. ఆ రోజూ, తరవాతా అతనెప్పుడూ ఏవో పుస్తకాల గురించీ, రచయితల గురించీ చెప్పుకుపోయేవాడు. అతను చెప్పిన మాటలు నాకు పూర్తిగా

బస్తాలో పుస్తకాల్ని కుక్కినట్టు సిటీ బస్సునిండా జనాన్ని ఎక్కించి డోర్ వేసేశాడు కండక్టరు. ఆడా, మగా జనం కదిలే మెదిలే చోటులేక అవస్థ పడిపోతున్నారు.

చివరికి ఒకావిడ మరీ భరించలేక వెనకాల నుంచున్నాయనతో 'చూడండి బాబూ! నా వీపు మీ మోచేతికి గుచ్చుకుంటున్నట్టుంది. కాస్త జరగండి' అంది చిరాగ్గా.

అర్థం కాకపోయినా, నాకూ చదవాలనే కోరికమాత్రం తీవ్రం అయిందనే చెప్పాలి. రచయితలూ, బాధ్యతలూ ఇవేవీ సరిగా నాకు తెలియవు. ఒక అరగంట ఆడవాళ్ళతో మాట్లాడగానే మగవాళ్ళు తమలో ఉన్న గొప్పతనం హఠాత్తుగా గుర్తించడమో లేక లేని గొప్పతనం ఆపాదించుకోడమో జరుగుతుంది. మధుమూర్తి ఈ రెంటిలో ఏ కోవకి చెందుతాడో ఆ రోజుల్లో సరిగా తెలియదు నాకు:

* * *

"ఏమిటిది? నిద్రా మెలకువా?" రెండు భుజాలూ పట్టుకుని కుదిపేస్తూ అడుగుతున్నారాయన ... కాఫీ తాగుతూ ఏదేనా సినిమా చూద్దాం రమ్మంటూ బలవంతం ఆరంభించారు. 'ఊఁ' అనకపోతే ఆరోజు ప్రారంభించిన వంటు మరో పక్షం వరకూ కాదని నాకు బాగా తెలుసు.

ఇద్దరం బయలుదేరాం.

కొద్దిగా వెన్నెల. పడక డాబా మీద. మోచెయ్యి తలగడమీద ఆనించి, పక్కపొడి నములుతూ అడిగారాయన. "సినిమా మీద ఏ ఉద్దేశం?" చెప్పాను. వెల్లకిలా పడుకుంటూ హఠాత్తుగా అన్నారాయన; "సినిమాల్ని ఇలా తిట్టడం మీ షేక్స్పియర్ నేర్పాడా?" మసక చీకట్లో ఓ విధంగా మెరుస్తున్న ఆయన కళ్ళలోకి సూటిగా చూశాను.

"షేక్స్పియర్ మీద పట్టిందారేం?"

"కోపమా?"

"మధ్య నాకెందుకు? — అతన్నంటే."

"అలా కాదోయి. రచయితలకి ఇతరులని ప్రభావితంచేసే జబ్బుంది. అందు కడిగాను."

"మా మూర్తి అలాటివాడు కాదు - అయినా అతను రచయితే ఒచ్చేవారం కథ చదవమని చెప్పాను.

"ఆడవాళ్ళ అభిమానం అంటే వాడు భయం."

"ఏం?"

"మర్చిపోరు. శతాబ్దం తరువాత కనిపించినా వాళ్ళకళ్ళలో పాత జ్ఞాపకాలు మెరిసి మనల్ని కంగారు పెడతాయి."

"మగవాళ్ళు?"

"మగవాళ్ళకి ప్రేమించడం ఊపిరి పీల్చడం అంత పాతబడిపోయింది."

"ఎంత మందిని మోసంచేశారు మహాశయా?"

"ఏలాకాదులే. మీ మూర్తి... పాపం..." వళ్ళోకి లాక్కుంటూ అన్నారాయన. నాకు ఎంతగా కోపం వచ్చింది.

"నన్ను దెప్పక్కర్లేదు. రచయిత కావడం మీ ఆఫీసు ఉద్యోగం

కంటే నయమే. తెలుసా?' నా ముఖం దగ్గిరికి తీసుకుంటూ, ఓ క్షణం తరవాత మెల్లిగా అన్నా రాయన. 'ఇది నిజంగా నీ ఉద్దేశ మేనా?' మరి మాట్లాడలేదు.

◆ ◆ ◆

మధుమూర్తి ఊళ్ళోలేదు. వాళ్ళ మేనత్తగారికి చాలా జబ్బు చేసింది. టెలిగ్రాం రాగానే వెళ్ళాడతను. అతను వెళ్ళిన మూడో నాడు కాబోలు ఏదో పండగయింది. మధుమూర్తి సాయంకాలం రావాలి అమ్మ గోలపెడుతున్నా స్వయంగా పెరుగు వడలు చేశాను. మధుమూర్తి వస్తాడు కాబట్టి వడలు చేశానో, అవి చేసిన తరవాతనే అతనికి పెట్టాలనుకున్నానో సరిగా జ్ఞాపకంలేదు. వడల హడావుడిలో ఉండిపోయాను. మధుమూర్తి రాలేదు. నాకు కోపం వచ్చిందను కుంటాను. వాళ్ళ మేనత్తగారు కాస్తా పోయారేమోనని ఆమెగారి భయం. పోతే ఈయన్ని రమ్మని టెలిగ్రాం ఇయ్యరూ?...మర్నాడు మధ్యాహ్నం వచ్చాడు మూర్తి. నే లేను. సాయంకాలం కాలేజీ నుంచి రాగానే వరండాలోనే కనిపించా డతను. 'హల్లో — పండక్కి ఏం తిన్నావు?' నేను కోపంగా చరచర లోపలికి వెళ్ళిపోయాను; వెనక నుంచి నవ్వు వినిపించింది. అమ్మ బలవంతం మీద ప్లేట్లో సావాపీలు పెట్టుకుని మధుమూర్తికోసం వెళ్లాను. గదిలో ఉన్నాడతను. కూచుని కలంలో సిరాపోసుకుంటు న్నాడు. చప్పుడయ్యేట్టు ప్లేటు టేబిలుమీద పెట్టి వెనక్కి తిరిగి వెళ్ళబోయాను. తల ఎత్తి చూసి నవ్వుతూ అన్నాడతను: 'ఒక్కమాట. తమరు నా అపరాధం ఏమిటో చెప్పి శిక్షించాలి' నవ్వుతూ వెనక్కి తిరి గాను. 'పండగ అత్తగారి ఇంటి దగ్గరే బావుందేమిటి?' 'ఓ, అదా. ఉండక తప్పలేదు. రైలు ఉదయం ఎప్పుడో ఉంది ... నా కిటికీ దగ్గర కూచుంటే ఉదయం ఎంత బావుం టుందో నీకు తెలియదు. రైలు పోతే పోయిందని కాసేపుకూచుని బయలు దేరాను. రైలు వెళ్ళిపోయింది ... ఏం, పండక్కి నాకోసం ఏమేనా దాచావా?'

'ఇది హోటలుకాదు. సంసా రుల కొంప.'


బిగ్గరగా నవ్వేస్తూ, నావేపు చూస్తూనే అన్నాడను; 'నీకు ఈ మాత్రం కోపం వస్తుందని తెలిస్తే నిజంగా రేపుకూడా వచ్చేవాణ్ణి కాదు.'

'అదేమిటి?'

'కోపం రాని అమ్మాయిలన్నా, అహంకారం లేని మగవాళ్ళన్నా నాకు అసహ్యం.'

'అర్థం కావడం లేదు.'

అతనేం మాట్లాడలేదు — నేనే రెట్టించాను.




'అదంతేలే. కొన్ని విషయాలు సరిగ్గా తెలియకపోతేనే బాగుంటాయి; ఈ ప్లేటులో ఏముందో నాకు తెలియనట్టు.'

'అవి సోవాసీలు.'

తింటూ తింటూ అన్నాడతను; 'మా అత్తయ్య కూతుర్ని కనలేకపోయిందని ఏకధారగా మొన్న రాత్రి ఒకటే ఏడుపు. నేనూ ఆమెతో బాధపడ్డాను.'

'పాపం, ఆమె జబ్బుతో ఉంది ఏదో అంటే సీకు నవ్వుగా ఉందా?'

'నవ్వా? నా పెళ్ళివిషయంకదా? నేనూ విచారించానని చెప్తున్నాను.'

'పోనీ చేసుకో.'

'ఆమెకు పిల్లల్లేరుగా.'

'పోనీ మరెవ్వరూ దొరకలేదా?'

నాలిక్కరుచుకోడం కొంచెం ఆలస్యం అయిపోయింది. ఓ క్షణం తరవాత మెల్లగా అతనే అన్నాడు: 'నాకు పెళ్ళంటే భయం వనూ. నిజం. తెలియని వ్యక్తి దగ్గరకొచ్చింతరవాత తెలుసుకోడానికి ప్రయత్నిస్తే ఏవేనా అవుతుంది. ప్చ్.'

నేనేం మాట్లాడలేదు. అందరి ఆడపిల్లల్లాగే, కొన్ని సంభాషణలు పొడిగించడం మంచిదికాదని నాకూ తెలుసు

‘ఎవరు చేశారివి ?’

‘నేనే.’

‘ఏం బాగాలేవు.’

‘కాదు మా అమ్మ.’

‘అలా చెప్పు. అందుకే అంత బాగున్నాయి.’

నే వెళ్ళిపోయాను!...మధుమూర్తి పండక్కి లేకపోతే నాకెందుకు కోపం వచ్చిందో తెలియలేదు. ఎందుకో అతను మాట్లాడే మాటలు తరవాత పదిరోజులకిగాని అర్థంకావు. పెళ్ళంటే భయంటు; నవ్వుకున్నాను. ఓ పదిరోజుల తరవాత మూర్తి మళ్ళీ అదృశ్యమైపోయాడు. నేను అమ్మ నడగలేదు. వెళ్ళిన మర్నాడో, మూడోనాడో ప్రత్యక్షమయ్యాడతను. ఆదివారం మధ్యాహ్నం పడక కుర్చీలో కూచుని ఏదో చదువుకుంటున్నాను. పక్క వాటాలోంచి మూర్తి మాటలు వినిపించాయి. కొంచెం విసుగ్గా ఆవిడ చెప్పేది వినిపించుకోకుండా తన గదిలోకి వెళ్ళిపోయాడతను. మళ్ళీ మధుమూర్తి కనిపించలేదు. నాకేం అర్థంకాలేదు. ఓ స్నేహితురాలు సాయంకాలం ఆరుగంటలకల్లా వస్తానని ఎగవేసింది. దాన్ని కాసేపు తిట్టుకుని ఏమీ తోచక మేడమీదకి వెళ్ళాను. పిట్టగోడ దగ్గరిగా కుర్చీ వేసుకుని కాళ్ళు రెండూ గోడ మీదకిచాపి ఆకాశంవేపు చూస్తున్నాడు మధుమూర్తి. ఓ చేతిలో సిగరెట్టు దగ్ధం అవుతోంది.

‘ఆకాశం ఎప్పుడు విరిగి పడుతుందనా ?’ దగ్గరిగా నడుస్తూ అన్నాను.

‘పడ్డా ఫరవా లేదని నాకు తెలుసు.’

‘ఎందుకని ?’

‘నువ్వు పక్కనే ఉన్నావుగా. అంతగా విరిగిపడితే నువ్వు కళ్ళెత్తి చూస్తే కళ్ళలో ఇరుక్కుపోతుంది.’ కొంచెంగా నవ్వుతూ మాట్లాడుతూనే సిగరెట్టు దాచడానికి అవస్థ పడుతున్నాడు.

‘నిప్పున్నచోట పొగ వుంటుంది— దాచక్కర్లేదు.’

‘అవును. నిజంలాగ.’

‘ఈ సిగరెట్లు ఎప్పటినుంచి ?’

‘అలవాటుకాదు. ఎప్పుడేనా చికాగ్గావుంటే కాలుస్తాను.’

‘ముందా సిగరెట్టు అవతల పారెయ్యి.’ మరోసారి తప్పదా అన్నట్టు నావేపుచూసి, ఆఖరిదమ్ము పీల్చి విసిరి దూరంగా పారేశాడతను. పొగ అతని నాసికా పుటాల్లోంచి వస్తుంటే ముక్కు మూసుకున్నాను. నవ్వేడతను.

‘చికాగ్గా ఎందుకుంటుంది ?’


గంభీరంగా, కొంచెం విసుగ్గా

అన్నాడతను, "నీకు తెలియదు వసూ. అమ్మకి ఎప్పుడూ నా పెళ్ళి విషయంతప్ప మరొకటి తోచదు. నాన్నగారు ఏమీ మాట్లాడరు. అందు వల్ల నేనే ఆమెనెప్పుడూ బాధ పెడుతున్నానేమో ననిపిస్తుంది ... నా ప్రాణాలుతీసి మొన్న ఎవర్నో చూడ్డానికి పంపింది. నీకు తెలియదేమో. మీ అమ్మగారే పంచాంగం చూసి వెళ్ళిరమ్మన్నారు."

"పెళ్ళన్నమాట. చెప్పలేదేం మరి? ఎప్పుడు?"

"ఎప్పుడూలేదు. వద్దన్నాను. చూడకుండా వద్దంటే బాగుండదని చూసి వద్దన్నాను, అంతే. ఎందుకిష్టం లేదంటుంది. ఎందుకని చెప్పను? నువ్వయితే ఇష్టం లేకుండా చేసుకుంటావా?" చెవుతూ చెవుతూ నన్నే ఉన్నట్టుండి అడగ్గానే కంగారుగా చూశా నతనివేపు. నా వేపే చూస్తున్నాడు మధుమూర్తి. ఎందుకో మొదటిసారిగా అతనిముందు సిగ్గు పడ్డాను. తలయెత్తి మళ్ళీ అతన్ని చూశాను.

నన్నే చూస్తున్న అతని చూపులు మరోవేపుకు తిరిగాయి. చాచిన అతని కాలికి అవతలి పక్కనే సిగరెట్ పెట్టె కనిపించింది. చటుక్కున అది అందుకున్నాను. ఒక్కసారి కంగారుగా నావేపుచూస్తూ అన్నాడు మధు: "ప్లీజ్. వసూ, అందులో రెండే వున్నాయి. ఇచ్చేయ్, ఇంకె



ప్పుడూ ఇక్కడ కాల్చను." ప్రాధేయపడ్డాడతను. తల అడ్డంగా తిప్పుతూ నిర్దాక్షిణ్యంగా పెట్టె గిరవాటు వెయ్యడానికి చెయ్యెత్తాను. మరో దోవలేక విసురుతున్న చేతిని అందుకున్నాడు మూర్తి. వెచ్చని అతని అరచేతిమధ్యా, నా గుప్పిటిమధ్యా పెట్టె ఎప్పుడో ఆకృతి కోల్పోయింది. తలవంచుకున్నా న్నేను; చెయ్యి వెనక్కి తీసుకోవాలని మర్చిపోయి. ఓ క్షణం తరవాత చెయ్యి మెల్లిగా అతనే విడిచాడు. ఎందుకో తరవాత అతనిముందు నుంచున్న అరగంటలో రెండుసార్లుకూడా సూటిగా చూడలేక పోయా నతనివేపు.

సంవత్సరం ఆయుష్షు పూర్తి కావచ్చింది నా చదువులాగ. కాలేజిలో వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. ఆఖరిరోజు ప్రదర్శనలు జరుగుతూండగానే మధ్యలో విసుగుపుట్టి లేచి ఇంటికి బయలు దేరాను. ఎక్కడా

రిక్షాజాడ కనిపించలేదు. గబగబ అడుగులేస్తున్న నాకు సైకిలుగంట వినబడగానే పక్కకి తప్పుకున్నాను.

'నే ననుకున్నంత మతిమరుపు లేదన్నమాట.'

పక్కనే సైకిలు దిగాడు మధుమూర్తి. అతను కాలేజికి వచ్చాడని నాకు తెలియదు. అప్పుడే లేచివచ్చేస్తున్నావేమని అడిగాను. సోడాతాగుదామని బయటికొచ్చాన్లట్టు. నేను కనిపించగానే సైకిలు మీద తనూ బయలుదేరాట్ట. నేనేం మాట్లాడలేదు.

ఉన్నట్టుండి అతనే అన్నాడు: 'నేను ఊరికి వెళ్ళిపోతున్నాను. నాన్నగారి స్నేహితు లెవరో విజయవాడలో వున్నారుట. నన్ను త్వరలో పంపిస్తే మంచి ఉద్యోగం ఒకటి ఇస్తామని రాశారు. నిన్ననే దరఖాస్తు పారేశాను.'

'ఎప్పుడు వెళతావు?'

'చెప్పలేను. అసలు నిజం ఏవిటంటే నాకు వెళ్ళాలని లేదు.'



మాటల మధ్యలోనే ఇంటి దగ్గరి కొచ్చేశాం. ఆ రోజు మొదటిసారిగా మధుమూర్తి గురించి చాలాసేపు ఆలోచించాను. ఆలోచనలోనే నిద్ర పట్టేసింది. నేను అతని గురించి ఏ నిశ్చయానికి వచ్చానో జ్ఞాపకం లేదు; బహుశా ఆరోజు నిద్రలోనే కరిగిపోయి వుంటుంది.

ఆ వేసంగుల్లో ముఖ్యంగా నన్ను బాగా ఆశ్చర్య పరిచింది నా పెళ్ళి!

♦ ♦ ♦

గుమ్మం దాటుతూ వెనక్కి తిరిగి వచ్చి అన్నారాయన : 'సాయంకాలం నే వచ్చేసరికి ఉత్సాహంచేసి వేడిగా ఉంచక పోయావా?' తర్జనితో బెదిరిస్తూ వెళ్ళిపోయారు తలుపేసు కొచ్చి లోపల కూచున్నాను. ఏమీ తోచదు. కాగితం కలం తీసుకుని సగం మర్చిపోయిన స్నేహితురాళ్ళకి ఉత్తరాలు రాయడం ప్రారంభించాను. అన్నీ ముగించేసరికి మధ్యాహ్నం దాటిపోయింది. అలసటగా కళ్ళు మూసుకున్న నాకు తలుపు సందులోంచిపడ్డ ఉత్తరాల కట్ట శబ్దం వినిపించింది. అన్నీ చేతికి తీసుకుని, ఒక్కొక్కటే అవతల పెడుతున్నాను. మిగిలిన ఒక్క కవరూ తెరిచి చూశాను. ఒక్కసారి మత్తు వదిలిపోయింది. మళ్ళీ ఓసారి చూశాను. ఆ క్షణంలో ఆ కవరు నాలో కదిలించిన కదలిక చెప్పడం నాకు చాతగాదు.

♦ ♦ ♦

కొద్ది రోజుల్లో వేసంగులు ముగుస్తాయనగానే, అనుకోకుండా ఆయన రావడం, చూడ్డం, తరవాత పెళ్ళి ఏర్పాట్లు చకచకా జరిగిపోయాయి. వేసవి ఆకాశం నిర్మలంగా ఉంది. మబ్బు తునకలు మచ్చుకైనా లేవు. నగ్నంగా ఉన్న నీలాకాశం వేపు చూస్తూ మేడమెట్లు ఎక్కుతున్నాను. చటుక్కున అతన్ని ఢీ కొట్టబోయి నిలదొక్కుకున్నాను. మధుమూర్తి దిగి వస్తున్నాడు. నే

---

ఒక మాసపత్రిక సంపాదకుడికి ఒక పాఠకుడు ఉత్తరం రాశాడు.

'అయ్యా! మీ పత్రికలో శీర్షికల్లోకూడా అచ్చుతప్పులు జాస్తీగా వుంటున్నాయి. గతసంచికలో మోసఫలితాలు అనడానికి బదులు మాసఫలితాలు అని పడింది ఈసారైనా సవరించ గోర్తాను.'

ఇంకో పాఠకుడు 'అర్యా! మాసఫలితాలు అనడానికి మాస ఫలితాలు అని వేశారు. పొరపాటు దిద్దుకోగలరని ఆశిస్తున్నాను' అని రాశాడు.

# సొగసైన కురులు



## రీటా

ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

రీటా కంపెనీ, మద్రాసు ।





పైకి రావడంతో తను కూడా వచ్చి కూచున్నాడు ? 'అయితే ముహూర్తం ఎప్పుడో ?' సంభాషణ ప్రారంభిస్తూ అన్నాడతను. సిగ్గుపడి ఓరగా అతన్ని చూశాను. అతను నవ్వడం లేదు. చెప్పాను. తరువాత మరో నిమిషం ఏమీ మాట్లాడలేదు మూర్తి.

'వసూ, చెప్పడం మర్చిపోయాను. నాకు విజయవాడలో ఉద్యోగం దొరికింది. త్వరలో వెళ్ళిపోతాను.'

'అయితే... ...' చటుక్కున తలెత్తి, పెళ్ళికి ఉండవా అన్నట్టుగా అడిగాను. ఉంటానని తల ఊపాడతను. కాసేపాగిన తరవాత ఇప్పుడే వస్తానంటూ వెళ్ళిపోయాడు మధుమూర్తి. ఉద్యోగం చెయ్యనన్న ఈ మనిషికి హఠాత్తుగా దానిమీద ఎందుకిష్టం కలిగిందో నాకు అర్థం కాలేదు. మొత్తానికి, అన్ని రోజుల్లోనూ, ఆ రోజంత తక్కువగా నాతో ఎప్పుడూ మాట్లాడలేదతను.

తరవాత పెళ్ళి హడావుడిలో అప్పుడప్పుడు కనిపించినా, పలకరించడానికి నాకు తీరికా, అవకాశం రెండూ దొరకలేదు. పలకరింపుగా నవ్వి వెళ్ళిపోయేవాడతను. సెలవు లేదు కాబట్టి వెంటనే తీసుకెడతానని మొండిపట్టు పట్టారీయన. పెళ్ళి జరిగినంత వేగంగానూ నేను కాపరానికి బయలుదేరాను. సాయం

కాలం రైలు కెడుతూ అందరితో చెప్పి మూర్తికోసం చూశాను. అవిడే అంది. అంతకుముందే పనుందంటూ ఎక్కడికో వెళుతూ, చీకటి వడ్డ తరవాతగానీ రావడానికి వీలు పడదని చెప్పి వెళ్ళాడట. రైలు కదిలిం తరవాత కూడా చూశాను. మధుమూర్తి మళ్ళీ నాకు కనిపించలేదు. కాపరానికి వచ్చిన ఈ మూడేళ్ళలో నేను ఎప్పుడు ఊరికి వెళ్ళినా, నే వెళ్ళిన ముందురోజే అతను వెళ్ళిపోవడమో, నే బయలుదేరిన మర్నాడే అతను రావడమో జరుగుతోంది.

* * *

ఆఫీసునుంచి రాగానే స్నానం చేసి, పక్కనే కూచుని ఒక్కో ఉత్తరం చూస్తున్నా రాయన! 'ఆ కవరేవిటీ? ...... అవునుగానీ ఏదీ ఉప్మా?' అరె ఉప్మా! దాని సంగతే మర్చిపోయాను. 'నీ మొహం చూస్తూనే తెలుస్తోంది; మర్చిపోయావు. కొంపదీసి మీఅమ్మగారు రమ్మని రాశారా, ఏదీ?' కవరు లాక్కున్నారాయన.

'సెభాష్, శుభలేఖా..మీ షేక్స్పియరు పెళ్ళా! అలా చెప్పు. ఊహాలోకంలో ఉప్మా ప్రసక్తే లేదు' ఆయన గొంతు కృత్రిమంగా ధ్వనించింది. చురుగ్గా అన్నాన్నేను; 'ఊహా లేదూ, లోకం లేదు. పొరపాటయి పోయింది, అంతే.'

'వసూ, నిజం చెప్పెయ్యి. మీ మధుమూర్తి పెళ్ళి గురించి ఆలోచిస్తూ బాధపడుతున్నావు గదూ? నీకు కోపం రాదంటే చెప్తాను. మొత్తానికి అతను నిజమైన ప్రేమికుడు కాదు సుమా. నువ్విలా రాగానే పెళ్ళి చేసుక్కూచున్నాడు.'

నా సహనం సగం పోయింది: కోపంగా అన్నాను.

'అయితే ఏవంటారు?'

'నే ననేది ఒకటే. నువ్వు ఒప్పుకోవు. ఎక్కడ అభిమానం ఉంటే అక్కడ బాధ ఉంటుంది. మీ మూర్తి నిన్ను చేసుకోలేదు. ఇవాళ శుభలేఖ చూడగానే నీ కాలేజీ రోజులు గుర్తు వచ్చి విచారిస్తూ కూచున్నావు – నా ఉప్మా మర్చిపోయి.'

నేను రెచ్చిపోతున్నాను. ఎక్కడ ఉప్మా, ఎక్కడ పెళ్ళి?

'వసూ, అంతకోపంగా చూడకు. నేను మొన్న ఓ రోజు అడిగాను. నేనేం ప్రేమించడం తప్పన లేదు. ఒప్పుకోమన్నాను. నా మాట విన లేదు నువ్వు. నన్నడుగు; నేనెప్పుడూ, ఎవర్నీ ప్రేమించలేదు. ప్రేమించడం, మరొకరిని పెళ్ళి చేసుకోడం, గుర్తు తెచ్చుకుని బాధపడ్డం, అదంతా మనసులో దాచుకోడం నాకు చాతకాదు.'

సంస్కారపు పొరలని చీల్చు కుంటూ, నా ముఖంలో వస్తున్న ప్రతి మార్పునూ గుచ్చి గుచ్చి చూస్తూ అంటున్న ఆయన మాటలు పూర్తి కాకుండానే ఒక్కసారి నేను రెచ్చిపోయాను :

"అవును. మధుమూర్తి అంటే నా కిష్టం, సరేనా ? అతన్నే రోజూ తల్చుకుంటూంటాను. ఇవాళ అతన్ని గురించి ఆలోచిస్తూ బాధ పడుతూనే మీ ఉహ్మా చెయ్యలేదు. మా మూర్తి మీలా కాదు. ఎవర్నీ ఎప్పుడూ అపార్థం చేసుకోడు. అతను రచయిత. చాలామందికంటె గొప్ప వాడు. సరేనా ?"

"మరిన్నాళ్లూ ఎందుకు చెప్ప లేదు ? అంత అతనంటే ఇష్టం ఉన్నదానివి అతన్నే చేసుకో కూడదూ ? ఇప్పుడు బాధపడ్డం దేనికి ?"

"నేనేం ఏడవడంలేదు—అపును చేసుకోలేదు; నా దురదృష్టం."

"ఆహా. ఇన్నాళ్లూ మనసులో బాధపడే బదులు ఉత్తరాలన్నా రాసుకో కూడదూ—ఓహో నేను అడ్డు కాబోలు."

"రాస్తాను; తప్పా ?"

"తప్పేముంది ? నా దెవళ్లో ప్రేమించి నా బోటి సామాను డితో కాపరం చేస్తూన్న పతివ్రతికి ఉత్తరం రాయడంలో తప్పేముంది ?"

"హు ! ఇంక మీ సంస్కారం ఎందుకు ? అతన్ని పట్టుకుని వాడూ వీడూ అనడానికా ?"

"పోనీ. నేను మీ మూర్తి గారితో పోల్చడానికి తగను. మీ మూర్తిగారంత సంస్కారం నాకు లేదు. సరా ?"

"వే నన లేదు."

"అన్నావు. మీ మూర్తి చాలా మంది కంటే గొప్పవన్నావు."

"అవును, అన్నాను. గొప్పే. అతను రచయిత."

"అలాగా, అతనంత సంస్కారం లేదంటావు."

"ఉంటే ఇలా అనరు."

"ఆహా"

"అవును; అవును."

"షటప్."

ఆయనకళ్ళు మరోసారి సంస్కారపు పొరలని చీల్చుకుంటూ నిప్పు రవ్వలు చిందాయి. నా చెంప ఛెళ్ళు మని బీటలు తీయగానే చెవుల్లో వింత శబ్దాలు మోగాయి.

**తల్లావఝ్ఝల పతంజలి**

□□□